


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022










# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022


## జనంకోసం జనసేన మహా పాదయాత్ర 31వ రోజు







శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగింది. నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, జనసేన శ్రేణులు సంయుక్తంగా జనసేన పార్టీ విధి విధానాల ముద్రించిన కరపత్రాలు పంచుతూ, నిస్వార్ధపరుడు, నీతి, నిజాయితీకి నిలువుటద్దంలా ఉండే ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ కి ఈసారి అవకాశం ఇవ్వాలని, చాపకింద నీరులా రాష్ట్రం నలుమూలల ప్రజాదరణతో రోజురోజుకీ బలపడుతున్న జనసేన పార్టీని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడానికి ప్రజలు సహకరించాలని, జనసేన ప్రభుత్వం వస్తే ప్రజలకు జరిగే మేలును, సమాజంలో వచ్చే మార్పును వివరిస్తూ, గ్రామంలో ప్రజల ఆదరణతో ఈ పాదయాత్ర ముందుకు సాగింది. జనసేన మహా పాదయాత్రలో మట్ట వెంకటేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావు, కోనే శ్రీను, గడగట్టి ప్రశాంత్ కుమార్, ముత్యాల హరీష్, మోహన్ పిఎస్పికె, మాధవరావు, వీరభద్రరావు, రొంగలి అభిరామ్ నాయుడు, కొండటి సత్యనారాయణ, మట్ట సుబ్రహ్మణ్యం, మాధవరం కోటేశ్వరరావు, అడపా నరసింహ, కవాళ్ళ సురేష్, ప్రగడ శ్రీహరి, మూర్తి, బైలపూడి శ్రీను, సందీప్ ముగ్గుల, రుద్ర నాగు, బాషా, బ్రహ్మ లతో పాటు నియోజకవర్గ జనసేన శ్రేణులు గల్లా రంగా, వేగిశెట్టి రాజు, నాతిపాము దొర, అరిగెల రామకృష్ణ, గాడాల జనసైనికులు, చిట్టిప్రోలు సత్తిబాబు, కమిడి సత్యనారాయణ, గుల్లింకల లోవరాజు, మద్దిరెడ్డి బాబులు, అడబాల సత్యనారాయణ, వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## చర్చ్ నిర్మాణానికి 30 సిమెంట్ బస్తాలు అందజేసిన యూఏఈ జనసేన



**ఒక్క అమలాపురంలోనే కాదు సమస్య ఎక్కడున్నా, సమస్య పరిష్కారానికి మేము ముందుంటాం అంటున్న యూఏఈ జనసేన నాయకులు**

శతఘ్ని న్యూస్: యూఏఈ జనసేన పార్టీ నాయకులు పెనుమాల జాన్ బాబు, మోగళ్ళ చంద్రశేఖర్, ముని కుమార్ ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం పందు వారి పేటలో నిర్మించే చర్చ్ కి ఫ్లోరింగ్ ప్లాస్టిఒగ్ నిమిత్తం 30 సిమెంట్ బస్తాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొప్పుల నాగ మానస, హనుమంతరావు, నాని, రాకేష్, కె.ప్రసాద్ సంఘ సభ్యులు పాస్టర్ సామ్యుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.





## బ్రిడ్జ్ నిర్మాణం కోసం నెల్లూరులో జాతీయ రహదారిపై జనసేన నిరసన



శతఘ్ని న్యూస్: నెల్లూరు నగర ఎమ్మెల్యేకి సీటు మీద ఉన్న ధ్యాస నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం మీద లేదని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీ చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి స్పష్టం చేశారు. వందలాది మంది ప్రజలు నిత్యం రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నా స్థానిక చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో హైవేపై బ్రిడ్జికి అనుమతి తెచ్చుకోలేని దుస్థితిలో శ్రీ అనిల్ ఉన్నారని మండిపడ్డారు. వందలాది మంది ప్రాణాలు తీసిన ఆ ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ అత్యవసరం అని.. వెంటనే అనుమతులు తీసుకుని నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జ్ నిర్మాణంలో జాప్యాన్ని నిసరిస్తూ పార్టీ శ్రేణులతో కలసి జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శ్రీ మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ రహదారి నుంచి నెల్లూరు ప్రధాన ద్వారంగా చెప్పుకునే చిల్డ్రన్స్ పార్క్ జంక్షన్ లో బ్రిడ్జ్ నిర్మాణం నానాటికీ జాప్యం జరుగుతూనే ఉంది. ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో ఎంత మంది ఈ హైవేకి బలయ్యారో.. వారి ఉసురు మీకు తగిలి తీరుతుంది. బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి తెచ్చుకోలేకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనం. ప్రజల ఓట్లతో గెలిచిన వారికి ప్రజా సమస్యల పట్ల జవాబుదారీతనం ఉండాలి. అది మరిచిన మీకు గుర్తు చేసేందుకే జనసేన పార్టీ తరపున నిరసన తెలియచేస్తున్నాం. ఇక్కడ వెంటనే బాక్స్ మోడల్ బ్రిడ్జ్ నిర్మించాలి అని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గునుకుల కిషోర్, నగర అధ్యక్షులు శ్రీ దుగ్గిశెట్టి సుజయబాబు, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ విభాగం కార్యదర్శి శ్రీ కొట్టె వెంకటేశ్వర్లు, వీర మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు శ్రీమతి కోలా విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022





## జనసేన పార్టీ ఐటి చైర్మన్ మిరియాల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐటి కోఆర్డినేటర్లు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్, ప్రశాశన్ నగర్ లో గల జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐటి ఇంఛార్జి గాలిదేవర తమ్మేష్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నియోజకవర్గాల ఐటి కో ఆర్డినేటర్లు జనసేన పార్టీ ఐటి వింగ్ చైర్మన్ శ్రీనివాస్ మిరియాలని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మిరియాల మాట్లాడుతూ నియోజకవరాలలో ఐటి విభాగాన్ని ఏ విధంగా బలోపేతం చేయాలి, జనసేన పార్టీ ఐటి టీమ్ డెవలప్ చేసిన అస్త్ర యాప్ ని ఏ విధంగా క్రియాశీలక సభులకు మరింత చేరువ చేయాలి అనే వివిధ అంశాలపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఐటి ఇంఛార్జి గాలిదేవర తమ్మేష్, అమలాపురం ఐటి కోఆర్డినేటర్ వేణు పలచోళ్ళ, రాజోలు ఐటి కోఆర్డినేటర్ ఎనుముల లక్ష్మణ్, మండపేట ఐటి కోఆర్డినేటర్ ప్రసన్న కుమార్, ముమ్మిడివరం ఐటి కోఆర్డినేటర్ ప్రకాష్ మరియు ముమ్మిడివరం సోషల్ మీడియ ఇంచార్జ్ గాలిదేవర వినోద్, రంపచోడవరం ఐటి కోఆర్డినేటర్ దుర్గ, రాజానగరం ఐటి కోఆర్డినేటర్ శ్రీరంగం వెంకట రమణ, రామచంద్రపురం ఐటి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పిఠాపురం నుండి రాజేష్, కె.ఎన్ టివి చైర్మన్ గంగా సురేష్ బండారు మరియు శతఘ్ని న్యూస్ వ్యవస్థాపకులు నాయుడు నిమ్మకాయల తదితరులు పాల్గొనడం జరిగింది.





## పితాని సమక్షంలో జనసేనలో చేరికలు








శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జి పితాని బాలకృష్ణ ముమ్మిడివరం మండలం కొత్తలంక మరియు చిన్న కొత్తలంక మరియు అనాతవరం గ్రామాల్లో నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ పట్ల ఆకర్షితులై కొత్తలంక గ్రామంలో సుమారు 55 మంది ఒలుపు కార్మికులు ఇతరులు పెద్దిరెడ్డి నాగబాబు ఆధ్వర్యంలో పితాని బాలకృష్ణ సమక్షంలో పలువురు వైసిపి టిడిపి పార్టీల నుండి జనసేన పార్టీలో చేరడం జరిగింది. శీలం మహా సాయి, గెద్దాడ గణపతి, పసుపులేటి రాజు, అయినవిల్లి దుర్గాప్రసాద్, గొంగుమళ్ళ వెంకన్న, మామిడిశెట్టి లోవరాజు, పేపకాయల భద్రం, లంక రాజా, కుంచనపల్లి మందేశ్వరరావు తదితరులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. అనంతరం కొత్తలంక గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న విత్తనాల సత్యనారాయణని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుద్దటి జమ్మి, గోదశి పుండరీష్, జక్కంశెట్టి పండు, తాళ్లూరి ప్రసాద్, గొల్లకోటి వెంకన్నబాబు, దూడల స్వామి, గేదెల స్వరూప్, గుత్తుల మల్లికార్జున రావు, గుత్తుల నాగబాబు, తోలేటి గోపి, నల్ల ఆండాల దేవి, వంగ విజయ సీతారాం, నాతి నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సత్యనారాయణ, కుంచనపల్లి ఆదినారాయణ, పెద్దిరెడ్డి నాగేంద్రబాబు, పెద్దిరెడ్డి కృష్ణమూర్తి, నాగులపల్లి దుర్గాప్రసాద్, నాగులపల్లి వీరబాబు, కేసనకుర్తి సురేష్, మట్టపర్తి శంకరం, జయను రామయ్య, పిల్ల చిన్న, వలవల శ్రీను, మునుకోటి జార్జి యాల సుభాషు, గంధం శ్రీను, మంగ గణపతి, మంగా మణికంత, జైను శేఖర్, వంగ భాస్కర్, పసుపులేటి నాని, వాకపల్లి దొర, మండేపూడి బాబి, ఎల్లమెల్లి లోకేష్, పొగాకు వీరబాబు, యాన్ల వెంకటరమణ, బొక్క రామచంద్రరావు, రాయుడు పృద్వి మరియు జనసేన కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




ఆదివారం, 25 సెప్టెంబర్ 2022

## శ్రమదానం చేసిన కాకినాడ జనసేన



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, ప్రజా అవసరాలను ముందుగా తెలుసుకుని వాటిని పరిష్కారం చేసే విధంగా ప్రయత్నం చేస్తూ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలం పెంచుకుంటూ ముందుకు వెళ్తున్నామని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పట్ల శ్రద్ద చూపకుండా పథకాలకి, భవనాలకి పేర్లు మార్చుకోవడానికి, భూకబ్జాలు, దందాలపైన ద్రుష్టి పెట్టి అభివృద్ధిని గాలికి వదిలేసిందని, జనసేన పార్టీ జనసైనకులు ప్రజలకు ఉపయోగకరమైన వాటిని వారి శక్తికి మించి చేస్తున్న వారిని అభినందనలు తెలిపిన జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్ పంతం నానాజీ. కాకినాడ రూరల్ మండలం సూర్యాపేట గ్రామపంచాయతీ పరిధిలోవాకలపూడి నుండి ఉప్పాడ వెళ్లే తొమ్మిదవ మైలురాయి వద్ద ఉన్న బ్రిడ్జికి ఆనుకుని ఉన్న మలుపు వద్ద ముళ్ల కంపలు పెరిగిపోవడంతో అనేక మంది వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పోలవరం గ్రామం జనసేన పార్టీ అధ్యక్షుడు హరి ఆధ్వర్యంలో జెసిబితో ముళ్ళ కంపలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ పీఏసీ సభ్యులు పంతం నానాజీ పాల్గొని శ్రమదానం చేసారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల పేర్లు మార్చడం, ప్రాంతాల మధ్య విభేదాలు పనిలో నిమగ్నమై ప్రజా అవసరాలను విస్మరిస్తోందని విమర్శించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని, వాటిని దృష్టిలో పెట్టుకుని బీచ్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ముళ్ళకంపలను స్వచ్చందంగా తొలగించే కార్యక్రమం చేపట్టిన పోలవరం గ్రామ అధ్యక్షులు హరికి, జనసైనికులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపీటీసీ ఓసుపల్లి రాజేశ్వరి రాము, నాయకులు కరెడ్ల గోవిందు, శిరంగు శ్రీను, మాదారపు తాతాజీ, గరికన సురేష్, మల్లె భాస్కర్, సోదే ముసలయ్య, నూకల నారాయణ రావు, తాటికాయల వీరబాబు, దాసరి శివ, పోసిన రాము, త్రిమూర్తులు, నందిపాటి రమణ, బాబీ, రామకృష్ణ, వేణు, శ్రీనివాస్, రమణ, రాజు, శివకిషోర్, సంతోష్, దొరబాబు, చిన్నారావు, సతీష్, జీనిశ్రీనూ, శరత్, బాబీ, రామకృష్ణ, రమణ, స్వామి, కిషోర్, ప్రసాద్, బుజ్జి, సాన శ్రీను, శివతేజ, శాండీ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట 26వ రోజు పాదయాత్ర



శతఘ్ని న్యూస్: ఏలూరు, ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటలో భాగంగా శనివారం పవర్ పేట స్టేషన్ సెంటర్ మీదుగా ఆర్.ఆర్. పేట, పత్తేబాద ఐదు గుళ్ళసెంటర్ వరకు పాదయాత్రను జననీరాజనాల నడుమ రెడ్డి అప్పల నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాఘవయ్య చౌదరి మరియు శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం సంక్షేమ పథకాల మీద ఉన్న దృష్టి రాష్ట్ర అభివృద్ధి మీద పెడితే ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుంది. కానీ జగన్ మోహన్ రెడ్డి తన సొంత స్వలాభం వ్యాపార అభివృద్ధి కోసం కేవలం ముఖ్యమంత్రి పదవిని అనుభవిస్తున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని రెడ్డి అప్పల నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. భ్రష్టు పట్టిన వ్యవస్థను కూకటివేళ్లతో సహా పెకిలించే శక్తి పవన్ కళ్యాణ్ అని రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇక్కడ ఉన్న వ్యాపారస్తుల వ్యాపారం చాలా దీనస్థితిలో ఉన్నాయని ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదని స్థానిక వ్యాపారస్తులు జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు ముందు ఆవేదనా వ్యక్తం చేశారు. టూటౌన్ మార్కెట్లో నిర్మాణం చేసిన దుకాణాల్లో మధ్యలో సరైన దారిలేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే వ్యాపారస్తులు బయట నుండి వచ్చి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులకు వ్యాపారాన్ని సజావుగా సాగినవకుండా చేస్తున్నారని చాలా ఇబ్బందులకు గురౌతున్నామని చెప్పి తెలియజేశారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరును మార్చాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జనసేన పార్టీ నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని ఉద్దేశం ఉంటే నూతనంగా యూనివర్సిటీ ఏర్పాటు చేసి మీ తండ్రి పేరు పెట్టుకొమ్మని రెడ్డి అప్పల నాయుడు సూచించారు. ఏలూరు నియోజకవర్గంలో ఏ డివిజన్లో చూసిన అనేక రకాల సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని, ఒక వైపు చెత్త ఆలోచనతో చెత్త పన్ను వేస్తూ మరో వైపు ఇంటి పన్ను విధిస్తూ, కరెంట్ ఛార్జీలు భారీగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని, ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారు అని రెడ్డి అప్పల నాయుడు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటను ప్రారంభించిన తరువాతే ఏలూరు నియోజకవర్గంలో అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం వారిలో కదలిక వచ్చింది అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళనానికి కనిపించడం లేదా అని రెడ్డి అప్పల నాయుడు ప్రశ్నించారు. ఏలూరు నియోజకవర్గంలో గడిచిన 38 నెలలుగా ప్రజల యొక్క ఆవేదన వినే నాధుడు లేకుండా పోయారు. అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విభాగాల్లోనూ విఫలమవుతున్నారు అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటు ప్రజల్ని అటు ప్రభుత్వాన్ని మేల్కొలిపి చైతన్య పరచడానికి ఈ జనసేన పోరుబాటను ప్రారంభించడం జరిగింది అని ఆయన వివరించారు. డివిజన్లో ఉన్న సమస్యలు అన్నీ కూడా ఇటు మున్సిపల్ కమిషనర్ కి, అటు అధికారులకు నివేదిక రూపంలో తెలియజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షుడు వీరంకి పండు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళ శ్రీనివాస్, నగర ఉపాధ్యక్షులు బొత్స మధు, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, నగర ఉపాధ్యక్షుడు బొత్స మధు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, జాయింట్ సెక్రటరీ ఎట్రించి ధర్మేంద్ర, కార్యవర్గ సభ్యులు బోండా రాము, కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి గొడవర్తి నవీన్, నాయకులు నిమ్మల శ్రీనివాసరావు, బొద్దాపు గోవిందు, కందుకూరి ఈశ్వరరావు, సుందరనీడి ప్రసాద్, బుద్ధా నాగేశ్వరరావు, సోషల్ సర్వీస్ మురళి, దనానా విజయ్, అగ్గాల శ్రీనివాస్, పల్లి విజయ్, తోట దుర్గా ప్రసాద్, వీర మహిళలు గిడుతూరి పద్మ, కావూరి వాణి, గుదే నాగమణి, సరళ, సుజాత, ఉమా దుర్గా జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.





## ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ కు జనసేన అండ

శతఘ్ని న్యూస్: మంగళగిరి, శనివారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ (ఏ.పి.ఎఫ్.ఏ) రాష్ట్ర కమిటీ సభ్యులు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి నవంబర్ 1 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధం అంటూ ఇచ్చిన జీవో (65) గురించి వారు చర్చించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 22న విడుదల చేసిన జీవో (65)లో నవంబర్ 1 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ అంటూ ఉండకూడదని పేర్కొన్నారు. ఇలా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తే ఆంధ్ర రాష్ట్రం మొత్తం మీద దాదాపుగా 10 లక్షల మంది ఈ వృత్తి మీద ఆధారపడి ఉన్నారని, వారికి ఈ వృత్తి తప్ప వేరే వృత్తి తెలియదని, వారి జీవనాధారం ఈ వృత్తి మీదే ఆధారపడి ఉంటుందని, ఈ సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను వివరించాలని కోరారు. చిల్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం మొత్తం మీద దాదాపు 10 లక్షల మంది, వారి కుటుంబాలు ఈ వృత్తి మీదే ఆధారపడి ఉన్నారని, ఇలా అర్ధాంతరంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నిషేధిస్తే ఈ వృత్తి మీద ఆధారపడి ఉన్నవారి జీవనాధారం మీద దెబ్బతీసినట్టే అవుతుందని అన్నారు. ఈ సమస్యను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి జనసేన పార్టీ తరపు నుంచి తగిన న్యాయం జరిగే విధంగా చూస్తామని జనసేన పార్టీ తరపున వారికి భరోసా కల్పించారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022


## ఆత్మకూరులో పవనన్న ప్రజాబాట 14వ రోజు






శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, కనీస వసతులు లేక విలవిలలాడుతున్న విలీన గ్రామాల ప్రజలు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృడసంకల్పంతో తలపెట్టిన పవనన్న ప్రజాబాట శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 14వ రోజుకు చేరుకుంది. శనివారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పేరారెడ్డి పల్లె గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చే క్రమంలో జనాభా తక్కువ కావడంతో, నెల్లూరు పాలెం మరియు వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగింది. మున్సిపాలిటీ ఏర్పడి పుష్కరకాలం దాటినప్పటికి, విలీన పంచాయతీల, గ్రామాలైన నెల్లూరు పాలెం, వెంకట్రావుపల్లి, పేరారెడ్డిపల్లి, అల్లిపురం, ముస్తాపురం, జాలయ్య నగరం, శాంతి నగరం, నర్సాపురం గ్రామాల్లో నేటికీ కనీస వసతులైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతాలన్నీ ఇప్పటికీ పల్లెలలాగే ఉన్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు ఈ గ్రామాలపై శ్రద్ధచూపి కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ తరపున ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ సకల సౌకర్యాలతో, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే, జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. పవన్ అన్న ప్రజాబాట 14వ రోజు సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అక్కడికి ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్ర, వంశీ, చంద్ర, పవన్, నాగరాజు, అనిల్, భాను, హజరత్ తదితరులు పాల్గొనడం జరిగింది.




SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022




# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ తో జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ జూమ్ సమావేశం





శతఘ్ని న్యూస్: జె.ఎస్.పి గ్లోబల్ టీమ్ ఆధ్వర్యంలో సురేష్ వరికూటి అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ తో శనివారం జె.ఎస్.పి గ్లోబల్ టీం జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ తమ దేశాల నుండి ఒక్కొక్కరిగా సేవలు అందించడం కంటే అందరూ సంఘటితమై ప్రపంచ వ్యాప్తంగా అన్ని టీంలు కలిసి ఒక్క టీంగా వెళ్ళాలి అనే ముఖ్య లక్ష్యంతో ఏర్పడినటువంటి "జె.ఎస్.పి గ్లోబల్ టీం" నుండి వివిధ దేశాలకు చెందిన ఎన్నారై జనసేన నాయకులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నటువంటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ తో వివిధ నియోజకవర్గాలకు చెందిన ఎన్నారై జనసేన నాయకులు తమ తమ నియోజకవర్గాలలోని సమస్యలపై చర్చించడం జరిగింది. అనేక దేశాల నుంచి ఎన్నారైలు సుమారు 21 దేశాల వారు ఒక మీటింగ్ కి వచ్చి ఇలాగా జనసేన ఇన్చార్జిలతో జూమ్ కాల్ ఏర్పాటు చేయడం అనేది చాలా సంతోషకరం అంటూ ఇటువంటి బాధ్యతలు తీసుకున్న వరికూటి సురేష్ కి అభినందనలు తెలియజేశారు. ★ ఈ సందర్భంగా కందుల దుర్గేష్ ముందస్తు ఎన్నికల గురించి మాట్లాడుతూ కచ్చితంగా ఎలక్షన్లు ఈసారి ముందస్తుగానే వస్తాయి అంటూ వచ్చే జనవరికి మన జనసేన పార్టీకి పొత్తు ఉంటుందా లేదా అనే దానిమీద మన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక క్లారిటీ ఇస్తూ పూర్తిస్థాయిలో ఇన్చార్జిల ప్రకటన జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

* ఇప్పటివరకు ఇన్చార్జిలను ప్రకటించ పోవడానికి గల ప్రధాన కారణం జనసేన పార్టీలో భారీ మార్పులు జరగనున్నట్లు తెలుపుతూ, ఈసారి పూర్తిస్థాయిలో గెలిచే అభ్యర్థులని పోటీలకు దించడానికి జనసేనాని సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.
* జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టినటువంటి జనవాణి కార్యక్రమం అయితేనేమి, కౌఉ రైతు భరోసా యాత్ర అయితేనేమి ప్రజలలో చాలా మార్పును తీసుకొచ్చాయని తెలియజేశారు. ★ మన స్వరాన్ని మన గళాన్ని వినిపించడానికి తెలియజేయడానికి మనకి పెద్ద పెద్ద టీవీ ఛానల్ లో సపోర్టు ఉండే పరిస్థితి ప్రస్తుతం లేదని సోషల్ మీడియాని మనం బలంగా వాడుకోవాలని ఇప్పటివరకు సోషల్ మీడియాలో స్పందిస్తున్న వారి తీరు చాలా అద్భుతంగా ఉంది అని తెలియజేశారు.
* ఈరోజు అమరావతిని మనం రాజధానిగా సాధించుకున్నాము అంటే ఒకే ఒక కారణం జనసేన అధినేత పవన్ కళ్యాణ్. ఎంతోమంది రైతుల అమరావతి రైతుల కన్నీటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బలంగా అమరావతి కోసం పోరాడారు ఈరోజు మన రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా తీసుకురావడంలో మనం విజయం సాధించాము అంటే ఒకే ఒక్క కారణం జనసేన అధినేత పవన్ కళ్యాణ్.
* జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయం ఒకటే ఆయన చెప్తుంది ఒకటే రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తు కోసం నేను జనసేన పార్టీని స్థాపించాను అని అదే ప్రక్రియలో జనసేనని ముందుకు నడిపిస్తాను అని తెలియజేయడం జరిగింది.
* జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించినటువంటి జనవాణి కార్యక్రమాలలో ఇన్చార్జిలు లేని నియోజకవర్గాల్లో సమస్యలను ఎలా గుర్తించాలి? ఎలా పరిష్కరించాలి అనే అంశాల మీద దుర్గేష్ చక్కటి వివరణ ఇస్తూ ఇన్చార్జిలు లేని నియోజకవర్గాల్లో ఇప్పటికే దర్యాప్తు చేపట్టామని ప్రజలకు కచ్చితంగా పరిష్కారం పవన్ కళ్యాణ్ దగ్గరుండి అందిస్తారని ఈ సమావేశంలో తెలియజేశారు.
* ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఈసారి బడాబడా వైయస్సార్ నాయకులే ఓడిపోయే దిశగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరఫున స్ట్రేటజీని సిద్ధం చేస్తున్నారని ఈ సమావేశంలో తెలియజేస్తూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు మీ జె.ఎస్.పి గ్లోబల్ వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ మీరు కూడా ఇలాగే అందరూ ఇన్చార్జిలతో మమేకమై మీ ఆలోచన విధాలను తెలియజేయాలని మీ గ్రూప్ ఇంకా ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేయాలని తెలియజేస్తున్నానని దుర్గేష్ తెలియజేయడం జరిగింది.

## చిత్తూరులో సమస్యలు పరిష్కరించాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: చిత్తూరు, జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ సూచనలమేరకు చంద్రగిరి నియోజకవర్గంలోని సమస్యల మీద కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి మీడియా ముఖంగా వినతి చేసిన నియోజకవర్గ నాయకులు, చిన్నగొట్టిగల్లు మండలంలో గిట్టుబాటు ధర మరియు ఇతర రైతు సమస్యలతో పాటు, తిరుపతి రూరల్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుచానూరులో బస్టాండ్ సమస్యతో పాటు చంద్రగిరి మరియు తిరుపతి రూరల్ లోని వరదల్లో కొట్టుకుపోయిన వంతెనల శాశ్వత నిర్మాణంలాంటి సమస్యలు కోకొల్లలు, స్థానిక మ్మెల్యేతో పాటు సీఎంని ఈ సమస్యల మీద దృష్టిసారించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కలప రవి, బీగల అరుణ, మండల అధ్యక్షులు వెంకట్ రాయల్, బొమ్మల కిషోర్, యశ్వంత్, ఉపాధ్యక్షులు మంజుల, రాంబాబు, రాకేష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.



## డెంగ్యూ మరియు వైరల్ జ్వరాల బాధితులను పరామర్శించిన బొమ్మడి నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం చినమామిడిపల్లిలో డెంగ్యూ మరియు వైరల్ జ్వరాలతో ఇబ్బంది పడుతున్న బాధితులను వారి ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి, పిఏసి సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మడి నాయకర్. ఈ కార్యక్రమంలో బందెల రవీంద్ర, జక్కం బాబ్జి, కూనపరెడ్డి రామకృష్ణ, గణేశ్న శ్రీరామ్, వట్టిప్రోలు సతీష్, బొమ్మిడి కృష్ణమూర్తి, యాదంరెడ్డి సుబ్బారావు, పోలిశెట్టి నళిని, బళ్ళ హనుమంతు, పులపర్తి రాంబాబు, పోలిశెట్టి సాంబ, ముక్కు గిరి, లక్కు బాబి, బెల్లంకొండ నాయుడు, తోట సురేష్, దూసనపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022


## మహా న్యూస్ ఎండి వంశీ అరెస్టును ఖండించిన మదనపల్లి జనసేన

శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, మదనపల్లిలో జర్నలిస్టులు జరిపిన నిరసన కార్యక్రమంలో వారికి మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం పాల్గొని మహా న్యూస్ ఎండి వంశీని అరెస్టు చేసిన విధానాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ రాష్ట్రంలో మానవ హక్కులు మృగ్యమైపోయాయని అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తిలోదకాలిస్తున్నారని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వ్యవస్థలను అడ్డుపెట్టుకుని రాజ్య హింసకు పాల్పడుతున్నారని కేవలం ఇతురులు చేసిన దానికి రంగులు పూయడం, పేర్లు మార్చి కొత్త పేర్లు పెట్టడము తప్ప, ప్రజలకి పనికి వచ్చే పని ప్రభుత్వం చేయడం లేదు. అధికారంలో ఉన్న వీరికి బుద్ధి చెప్పే రోజులు త్వరలో వస్తాయని పేర్కొన్నారు జర్నలిస్టులకి జనసేన పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. మీకోసం జనసేన గట్టిగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## పేడాడ రామమోహన్ ఆధ్వర్యంలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: ఆముదాలవలస, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గ జనసేన నాయకులు పేడాడ రామమోహన్ పొందూరు మండలంలో జనసైనికులకు మరియు నాయకులకు నా సేన కోసం నా వంతు కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరిస్తూ పార్టీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచనలిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## మానసిక విద్యార్థుల సమక్షంలో వార్షికోత్సవ వేడుక

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, ఎంపిటిసిలుగా విజయం సాధించి ప్రమాణ స్వీకారం స్వీకరించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా శనివారం కొంకాపల్లి హరి మనోవికాస కేంద్రంలో మానసిక విద్యార్థుల సమక్షంలో చిందాడగరువు జనసేన పార్టీ ఎంపిటిసి మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి వారి ధన సహాయంతో స్వీట్ హాట్ మానసిక విద్యార్థులకు, వృద్ధులకు, అనాధలకు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా దంపతులిద్దరూ మాట్లాడుతూ మమ్మల్ని ఎంపీటీసీగా నెగ్గించిన చిందాడగరువు ప్రజలకు, జనసైనికులకు, పెద్దలకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని కూడా వచ్చే 2024 ఎన్నికల్లో సీఎంను చేసేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తోటి ఎంపీటీసీలకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.



## పలుకుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చిన యడ్లపల్లి రామ్ సుధీర్

* జనసైనికుడు ఈదా దిలీప్ కు రూపాయలు 10 వేల ఆర్థికసాయం
* ఇటీవల పురుగుమందు పిచికారి చేస్తూ పొలంలో పడి ఈదా దిలీప్ హఠాన్మరణం
* చేనేత కుటుంబానికి రూపాయలు 5 వేలు ఆర్థికసాయం

శతఘ్ని న్యూస్: కృష్ణా జిల్లా, పెడన నియోజకవర్గం, బంటుమిల్లి మండలం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు ఈదా దిలీప్ వ్యవసాయ పనులు చేస్తూ ఉంటారు. సెప్టెంబర్ 17 వ తారీకున పొలంలో పురుగుమందులు పిచికారీ చేసేందుకు వెళ్ళారు, పిచికారీ చేస్తూ ఉండగానే పొలంలో స్పృహతప్పి పడిపోయారు. హాస్పిటల్ కు తరలించే మార్గంలో మృతిచెందారు. స్థానిక జనసేన కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ శనివారం ఆముదాలపల్లి గ్రామంలోని ఈదా దిలీప్ ఇంటికి వెళ్లి అతని కుటుంబాన్ని పరామర్శించారు. జనసేన పార్టీ తరపున రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందచేశారు. ఈదా దిలీప్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి ఎలాంటి అవసరం ఉన్నా సమాచారం ఇవ్వాలని స్థానిక జనసేన శ్రేణులకు సూచించారు. అనంతరం పెడన పట్టణం 22 వ వార్డు రామలక్ష్మి వీవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పులి. విమల గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ 23వ తేదీ శుక్రవారం కాలం చేశారు. భర్త పేరు పులి. శివకుమార్ వృత్తి చేనేత ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జనసేన నేత యడ్లపల్లి రామ్ సుధీర్ శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గోట్రు రవి కిరణ్, కార్యదర్శి మారుబోయెన సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి బత్తుల సాంబశివ రావు, వల్లారపు వెంకటేష్ (బాబీ), చిటికినేని రవితేజ, జనసేన నాయకులు దివి శ్రీనివాస్, పోలగాని లక్ష్మీ నారాయణ, కొప్పినీటి శివమణి, ఎం. అశోక్ కుమార్, కొఠారి మల్లిబాబు, నందం శివ, బాకీ నాని, వినోద్, పవన్ స్థానికులు చోటి, మెడక కిషోర్ పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాద బాధితునికి మనోధైర్యాన్నిచ్చిన పాలూరు బాబు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, బాడంగి మండలం వాడాడ గ్రామానికి చెందిన జనార్ధనరావు అనే వ్యక్తి బొబ్బిలి విద్యుత్ సబ్ స్టేషన్లో స్విఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా శరీరమంతా కాలిపోవడం జరిగింది. అతని కుటుంబ సభ్యులను జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీ బాబు పాలూరు గారు మరియు కురుపాం పార్వతీపురం,బొబ్బిలి నియోజక వర్గ నాయకులు మరియు జనసైనికులు పరామర్శించి, ఆ కుటుంబానికి ధైర్యం చెప్తూ మీకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బాబు పాలురు భరోసా ఇవ్వడం జరిగింది. అలాగే విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల కష్టాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని మీకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మీ అబ్బాయి క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చేవరకు మీకు అండగా ఉంటామని ఏ అవసరం వచ్చినా మాకు కాల్ చేయండి అని చెప్తూ వాళ్ళలో గుండె ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022





## అప్పారావు కుటుంబానికి ఆర్థికసాయమందించిన ఉభయగోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్స్

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండలం, మల్లవరం గ్రామంలో ఇక్కడ జనంకోసం జనసేన 290వ రోజు కార్యక్రమంలో భాగంగా పాటంశెట్టి సూర్యచంద్రరావు, అప్పారావు ఇంటికి వెళ్లడం ఆయన స్థితిని చూసి వీడియో చేయడం జరిగింది. ఆ వీడియోకి స్పందిస్తూ ఉభయగోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్స్ కదలి ఈశ్వరి, ముత్యాల జయలక్ష్మి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## జనసైనికుని పరామర్శించిన మేడ గురుదత్ ప్రసాద్

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, తోకడా గ్రామానికి చెందిన ఉదంద్రవు బాబీ తాతయ్య కాపు వైరల్ ఫీవర్ కారణంగా రాజమహేంద్రవరంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనసైనికుడిని పరామర్శించిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్, రాజానగరం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి విష్ణు చక్రరావు, కోరుకొండ మండలం వైస్ ప్రెసిడెంట్ ముక్క రాంబాబు, పెద్ద కాపు తదితరులు పాల్గొన్నారు.




## గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన 5వ రోజు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం గదభవలస పంచాయతీ గిరిజన ప్రజలను కలిసిన వీరఘట్టం మండలం జనసేన పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మత్స పుండరీకం మాట్లాడుతూ ప్రజావాణి, రైతు భరోసా యాత్ర, జనసేన పార్టీ మేనిఫెస్టో క్రియాశీలక సభ్యత్వం గురించి మహిళలకు, యువతకు, పెద్దలకు, తెలియజేసారు. గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమం ద్వారా ప్రజ దగ్గరకు వెళ్ళి గ్రామంలోని ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రజావాణి ద్వారా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. మీ గ్రామ పంచాయతీ నుండి పవన్ కళ్యాణ్ చేపట్టిన "జనవాణి జనసేన" కార్యక్రమంలో మీ గ్రామ పంచాయతీ సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు త్వరలో విశాఖపట్నం జరుగు కార్యక్రమానికి రావాలని కోరారు. జనసేన జానీ మాట్లాడుతూ గదభవలస గ్రామ ప్రజలకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర చేపట్టారు 3000 మంది కౌలు రైతులు చనిపోయారని, వాళ్ల కుటుంబాలను నేరుగా పరామర్శించి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. అలాంటి నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్ను కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జనసేన పార్టీని గురించి వివరించి వాళ్లకు అవగాహన కల్పించారు. అలాగే వృద్ధులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కొండల్లో, కొనల్లో జీవిస్తున్న మాకు, మా ఊరి సమస్యలుగురించి తెలుసుకోడానికి వచ్చిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని గదభవలస గిరిజన ప్రజలు జనసైనికులతో అన్నారు. కర్ణేన సాయి పవన్ గ్రామ ప్రజలలో జనసేన పార్టీ పట్ల అపూర్వ ఆదరణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు రాజు, దూసి ప్రణీత్, బి.పి నాయుడు, వావిలపల్లి నాగభూషన్, దండేల సతీష్, కంటు మురళి తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ గోపాల్ ని కలిసిన ఐటీ కోఆర్డినేటర్ వరప్రసాద్



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటీ, జనసేన పార్టీ కోసం మొదట నుంచి కష్టపడుతున్న సీనియర్ నాయకులు కుంపట్ల విజయ్ గోపాల్ ని కలిసిన కాకినాడ సిటీ ఐ.టి కోఆర్డినేటర్ ఎలూసురి వరప్రసాద్.

## చౌదరి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ని రాజు

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం, వంగర మండలం, చౌదరి వలస గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతున్న చౌదరి శ్రీనివాసరావు (14) శుక్రవారం వేగావతి నది అవతల మరువాడ ఉన్నత పాఠశాలకు తోటి విద్యార్థులతో పాటు నది దాటి వెళ్ళే క్రమంలో కొట్టుకుపోయాడు. శుక్రవారం రోజంతా పోలీసులు, అధికారులు, స్థానికుల సహాయంతో గాలించినా అతని జాడ కనిపించలేదు. విషయం తెలుసుకున్న రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్ని రాజు జనసైనికులతో కలిసి శనివారం ఉదయం కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. నదీ పరివాహక ప్రాంతంలో శ్రీనివాసరావు ఆచూకీ కోసం గాలిస్తుండగా అధికారులు, స్థానికుల సమన్వయంతో పాటు ఎన్ని రాజు మరియు జనసైనికుల సహకారంతో తన ఆచూకీ మధ్యాహ్నం లభించింది. ఈ క్రమంలో శ్రీనివాసరావు చదువుతున్న పాఠశాలను రాజు జనసైనికులతో సందర్శించి, ఉపాధ్యాయులను అబ్బాయి వివరాలను అడిగి పాఠశాల మౌళిక వసతుల గురించి చర్చించారు. పాఠశాలకు నాడు – నేడు కార్యక్రమం ద్వారా ఇంకా పూర్తికాని పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడమని ఉపాధ్యాయులకు చెప్పారు. అలాగే చౌదరి వలస గ్రామానికి చెందిన విద్యార్థులను నది దాటే అవసరం లేకుండా వారికి అన్ని మౌళిక వసతులు ఉండేటట్లు వేరే పాఠశాలకు మార్పించే ఆలోచన వీలైనంత త్వరగా చేయాలని రాజు జిల్లా విద్యాశాఖాధికారిని కోరటం జరిగింది. ఈ బాధాకరమైన సంఘటనను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజలను అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నాక ఎన్ని రాజు మాట్లాడుతూ.. ఇటువంటి వరదలు వచ్చే సమయంలో పాచిపెంట డ్యాంకు దిగువ ఉన్న ప్రాంతాలకు ప్రమాద హెచ్చరిక మరియు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా డ్యాం గేట్లు ఎత్తివేయటం వల్ల ఇలా జరిగింది అని ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఒకవేళ అలా జరిగినట్లయితే ప్రభుత్వం దీని పై విచారణ జరిపించాలని, నిజనిర్ధారణ జరిగితే, ప్రభుత్వం తక్షణమే ఈ సంఘటనపై బాధ్యత వహించి ఆ కుటుంబానికి తగినంత నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున ఎన్ని రాజు డిమాండ్ చేయటం జరిగింది. ఈ హృదయ విచారకరమైన ఘటన వల్ల కుటుంబ సభ్యులను చూసి ఎన్ని రాజుతో పాటు ఘటన స్థలానికి చేరుకున్న జనసైనికులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటన స్థలానికి ఎన్ని రాజుతో పాటు జనసైనికులు సత్యనారాయణ, జన, వెంకటరమణ, అన్నం నాయుడు, అప్పలనాయుడు, కిరణ్, గోవింద్, శివరాం వెళ్ళటం జరిగింది.






# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022





## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వంపురు గంగులయ్య

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, జనసేన పార్టీ కొయ్యూరు మండల నాయకులు, లక్ష్మణ్, బుజ్జిబాబు, నాని, సిద్దు వంటి నాయకులు ప్రాతినిధ్యం వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాడేరు అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జ్ డా.వంపురు గంగులయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది, మన ప్రాంతం లాంటి గిరిజన ప్రాంతంలో ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉందని అన్నారు. కార్పొరేషన్ నిధులు మాయం చేశారు. ఉద్యోగులకు వేధింపులు, సర్పంచ్ ల అధికారులకు కత్తెర గిరిజనులకు విద్యకు దూరం పెంచుతున్నారు. ఇలా అనేకరంగాల్లో మోసం చేస్తూనే ఉన్నారు. మాటిడితే సమస్యల నుంచి ప్రజా ఆలోచన దృష్టి మల్లింపులో భాగంగా కొత్త సమస్య సృష్టిస్తున్నారు. జాబ్ కాలెండర్ లేదు, భాష వలంటీర్లను తొలగింపు, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వర్కర్లను రద్దు చేశారు ఫలితంగా స్కూల్స్ లో బాల, బాలికల మరణాలు పెరుగుతోంది. ఇవాళ ఈ కొయ్యూరు మండలంలో పరిశీలిస్తే రోడ్ల సమస్యలు అధికంగా ఉంది. అధికార, ప్రతిపక్షాలు మేము గొప్ప చేసామంటే కాదు మేమే అభివృద్ధి చేశామని పొట్లాడుకుంటున్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది వీళ్ళ వీధి పోరాటాలు కాదు విధాన దృక్పధంతో కూడిన అభివృద్ధి కావాలి. అది మరిచి ఉనికి చాటుకొనే చౌకబారు ప్రయత్నం చేస్తూ ప్రజాభిమానం పొందలనుకుంటున్నారు. గిరిజన ప్రజలు కాలంతో పాటు చాలా వేగంగా మార్పును స్వాగతిస్తున్నారని తెలియదు కాబోలు, సవాల్ కి ప్రతి సవాల్ విసురుతూ సమస్యల సవాళ్ళను తీర్చకుండా వీధి నాటకాలు చేస్తూ సోషల్ మీడియాలలో ఎంటర్ టైన్ చేస్తున్నారని విమర్శించారు. గ్రామస్థాయి అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారని, సర్పంచ్ ల అధికారలకు అడ్డుపడి గ్రామాల అభీవృద్ధికి నిరోధకంగా మారారని వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కొయ్యూరు మండల నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజలారా మనమంతా నిజాయితీగా ఓటు వేసి జనసేన పార్టీని గెలిపిస్తే సుస్థిర అభివృద్ధి సాధ్యామని తద్వారా యువత భవిష్యత్ బాగుంటుందని కొయ్యూరు మండల నాయకులంతా జనసేన పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉన్నామని మనమంతా మార్పు కోసం స్వాగతం పలకాలని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో పాడేరు అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపురు గంగులయ్య, చింతపల్లి మండల నాయకులు వాడకని నాని, పుండరీనాద్, పాడేరు నాయకులు అశోక్ సాలేబు, మజ్జి సత్యనారాయణ, మజ్జి సంతోష్, కొయ్యూరు మండల నాయకులు లక్ష్మణ్, సాగినా బుజ్జిబాబు, సిహెచ్.సిద్ధు, జె సూర్యప్రకాష్, పి రాజేష్, పి రాంప్రసాద్, సెగ్గె నాని తదితర జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.




## శాశ్వత అంగన్వాడి భవనాలు నిర్మించాలని జనసేన డిమాండ్



శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లకు శాశ్వత భవనాలు లేవు అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ దృష్టికి రావడంతో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ మరియు విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్ మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ రామ్ తాళ్ళురి ఆదేశాలతో మండలంలో ఉన్న జిల్లా నాయకులు మరియు జనసేన కార్యకర్తలతో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్లకు ఐసిడిసి నుంచి అన్ని విధాలుగా నిధులు అందుతున్న ప్రభుత్వం నుంచి శాశ్వత భవనాలు లేక అద్దె భవనాలలో పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అని అంగన్వాడి సెంటర్లకు కరెంటు నీటి సమస్యలు ఉన్నాయని తెలియపరచడం జరిగింది. అద్దె భవనాలకు అద్దె చెల్లించడంలో సకాల సమయంలో అందడం లేదని జాప్యం జరుగుతుందని తద్వారా తమ సొంత నిధులతో నిర్వహిస్తున్నామని తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని అంగన్వాడి సెంటర్లలకు శాశ్వత భవనాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎన్నో ప్రభుత్వాలు మారినా అంగన్వాడి సెంటర్లకు శాశ్వత భవనాలు కల్పించడంలో విఫలమయ్యాయని కానీ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అయినా అంగన్వాడీ సెంటర్లకు శాశ్వత భవనాలు నిర్మిస్తారని ఎన్నో ఆశలతో ఉన్నటువంటి టీచర్లకు నిరాశ ఎదురయిందని ఇకనైనా అంగన్వాడి శాశ్వత భవనాలు నిర్మించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థి మరియు యువజన విభాగం నాయకులు గొల్ల వీరభద్రం, గరికె రాంబాబు జనసేన నాయకులు బొలగాని పవన్ కళ్యాణ్, నక్కన రమేష్, నగరికంటి రాము, తొర్లికుంట ప్రసాద్, పద్దం శివ, జల్లారపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆద్వర్యంలో దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో నోటు పుస్తకాల పంపిణీ




శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ ఆద్వర్యంలో దాన ధర్మ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో అనంతపురం జిల్లా, బుక్కరాయ సముద్రం మండలంలోని భద్రంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందరికీ నోటు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేటి బాలలే రేపటి పౌరులని వారు సమాజంలో గౌరవంగా బ్రతకాలంటే... వారి భవిష్యత్తు బాగుగా ఉండాలంటే చదువు మాత్రమే ఏకైక మార్గమని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్ర శేఖర్ తెలిపారు. జనసేన పార్టీ నాయకులను ఎవరు ఎంతగా తూలనాడినా వారి తాటాకు చప్పుళ్ళకు జనసేన పార్టీ బెదరదని ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు జయశంకర్, నరశింహా, జనసేన పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి చొప్పా, చంద్ర శేఖర్, జనసేన పార్టీ నాయకులు రాగే శివ, సాకే కుళ్ళాయప్ప, జనార్ధన్, రామాంజి మరియు భద్రం పల్లి చొప్పా, ఓబులపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొన్నూరులో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: పొన్నూరు, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కార్యక్రమం శనివారం పొన్నూరు మండలం, కట్టెంపూడి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు కొమ్మినేని నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా వింగ్ కో ఆర్డినేటర్ శ్రీమతి బి పార్వతి నాయుడు మాట్లాడుతూ... భావితరాల కోసం బాధ్యతగా పోరాడే జనసేన పార్టీకి మనమందరం మద్దతుగా నిలవాలని, పార్టీని ఆర్ధికంగా బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కార్యవర్గ సభ్యులు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.




## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం ఉప్ప గ్రామం జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సురకత్తి రాంబాబు అతని భార్య భానుప్రియ కొంత కాలంగా అనారోగ్యంతో ఉందని విషయము తెలుసుకొని అరకు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు పార్లమెంట్ వర్కింగ్ కమిటీ సభ్యుడు కొన్నేడి లక్ష్మణ్ రావు మరియు సంతోష్ సింగ్ అలాగే డుంబ్రిగుడ మండల అధ్యక్షుడు కొన్నేడి చిన్నారావు, జనసైనికుడు చొంపి అప్పలరాజు కలిసి సురకత్తి భానుప్రియకి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022




## పలుకుటుంబాలకు మనోధైర్యాన్నిచ్చిన బత్తుల దంపతులు



శతఘ్ని న్యూస్: ఏడిద సూరికి వైద్య ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సహాయం

రాజానగరం, సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో పెరాలసిస్ వలన బాధ పడుతున్న ఏడిద సూరిని రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి అతని వైద్య ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని జనసైనికుల చేతుల మీదుగా అందించడం జరిగింది.



### దార్ల అరవరాజుకి వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం

సీతానగరం మండలం, ఇనుగంటివారిపేట గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న దార్ల అరవరాజుని రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతని వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని జనసైనికుల చేతుల మీదుగా అందించడం జరిగింది.



### ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 10,000 ఆర్థికసాయం

సీతానగరం మండలం, రాజంపేట గ్రామం చెందిన రైతు దుళ్ళ వీరబాబు వ్యవసాయం వలన అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకుని తనువు చాలించారు. ఆయన మరణంతో కుటుంబం మరింత దిగ్భ్రాంతికి లోనై జీవనాన్ని సాగిస్తున్నారు. సీతానగరం మండలం జనసైనికుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి రాజంపేటలోని వీరబాబు స్వగృహానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతానగరం జనసైనికుల చేతుల మీదుగా 10,000 ఆర్థిక సహాయాన్ని వీరబాబు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



### తడికొప్పుల సుబ్బారావుకి వైద్య ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సహాయం

సీతానగరం మండలం, కూనవరం గ్రామానికి చెందిన తడికొప్పుల సుబ్బారావు ఇటీవల ఆక్సిడెంట్ గురి కావడంతో పక్కటెముకలు చిట్లడంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని 5000/– ఆర్థిక సహాయం అందించిన బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి.

### తంబాబత్తుల నారాయడుకి వైద్య ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయల ఆర్థిక సహాయం

సీతానగరం మండలం కూనవరం గ్రామానికి చెందిన తంబాబత్తుల నారాయడు ఇటీవల ఆక్సిడెంట్ కి గురికావడంతో వైద్యం చేయించుకుంటున్నారు. ఈ సమస్యని జనసైనికులు రాజానగరం నియోజకవర్గం జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. కూనవరంలోని నారాయడు గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనసైనికుల చేతుల మీదుగా 5000/– ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామంలో పెరాలసిస్ వలన బాధ పడుతున్న సొంగా సూరిబాబు ఈ మధ్యనే తుది శ్వాస విడవడం జరిగింది. సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. అనంతరం సూరిబాబుకి జనసైనికుల మధ్య, సూరిబాబు నివాసం వద్ద నివాళులు అర్పించడం జరిగింది.

సీతానగరం మండలం, రఘుదేవపురం గ్రామ వాస్తవ్యురాలు బుర్ల లక్ష్మీ నరసమ్మ ఈ మధ్యకాలంలో తుది శ్వాస విడవడం జరిగింది. సీతానగరం మండలం జనసేన శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి నరసమ్మ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.



ఇటీవల కాలంలో గుండెపోటు కారణంగా స్వర్గస్తులైన నరేంద్రపురం గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ గట్టెం పెద్దకాపు కుటుంబాన్ని శనివారం రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించడం జరిగింది.

ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా స్వర్గస్తులైన నరేంద్రపురం గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ ప్రగడ వాసు కుటుంబాన్ని శనివారం రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించడం జరిగింది.



నందరాడ వాస్తవ్యుడు చిక్కిరెడ్డి సత్యనారాయణ తల్లి లక్ష్మీకాంతం ఇటీవల కాలంలో మరణించారు. జనసేన శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి సత్యనారాయణని పరామర్శించి లక్ష్మీకాంతంకి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందరాడ గ్రామ జనసేన శ్రేణులు సోలా సతీష్, బాదం రమణ పాల్గొన్నారు.

లంకూరు గ్రామ వాస్తవ్యుడు మట్ట సుబ్రహ్మణ్యం తల్లి మట్ట మంగాయమ్మ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు జారి పడి చికిత్స పొందుతున్నారు. సీతానగరం మండలం జనసేన శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి సుబ్రహ్మణ్యం తల్లిని పరామర్శించి సంఘటన జరిగిన వివరాలను తెలుసుకుని ఆమె త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లంకూరు జనసైనికులు, సీతానగరం మండల జనసేన శ్రేణులు మట్ట వెంకటేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావు, కోనే శ్రీను, గడగట్టి ప్రశాంత్ కుమార్, ముత్యాల హరీష్, మోహన్ పి.ఎస్.పి.కె, మాధవరావు, వీరభద్రరావు, రొంగలి అభిరామ్ నాయుడు, కొండటి సత్యనారాయణ, మట్ట సుబ్రహ్మణ్యం, మాధవరం కోటేశ్వరరావు, అడపా నరసింహ, కవాళ్ళ సురేష్, ప్రగడ శ్రీహరి, మూర్తి, బైలపూడి శ్రీను, సందీప్ ముగ్గుల, రుద్ర నాగు, బాషా, బ్రహ్మ లతో పాటు నియోజకవర్గ జనసేన శ్రేణులు గల్లా రంగా, వేగిశెట్టి రాజు, నాతిపాము దొర, అరిగెల రామకృష్ణ, గాడాల జనసైనికులు, చిట్టిప్రోలు సత్తిబాబు, కమిడి సత్యనారాయణ, గుల్లింకల లోవరాజు, మద్దిరెడ్డి బాబులు, అడబాల సత్యనారాయణ మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.





SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022




## దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన

శతఘ్ని న్యూస్: విజయవాడ, దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన పార్టీ అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు మరియు జనసేన పార్టీ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్



ఈ సందర్భంగా మహేష్ గారు మాట్లాడుతూ
* దసరా ఉత్సవ ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయి.
* శాఖల మధ్య సమన్వయం లేదు. క్యూలైన్ల ఏర్పాటు కూడా ఇంతవరకు పూర్తి కాలేదు.
* సామాన్య భక్తులకు భోజన వసతి మరియు లిఫ్ట్ సౌకర్యం కల్పించాల్సిందే.
* పోలీస్, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు చెందిన సిబ్బందికి రోజుకు 180 రూపాయలతో భోజనం ఏర్పాట్లు సామాన్య భక్తులకు 20 రూపాయలతో సాంబార్ అన్నం ఇదెక్కడి న్యాయం.
* కళా వేదిక ఇంతవరకు ఏర్పాటు చేయలేదు.
* పార్కింగ్ అస్తవ్యస్తంగా ఉంది.
* దుర్గా ఘాట్ లో జల్లు స్నానాలు సరిగ్గా పనిచేయడం లేదు.
* దుర్గా ఘాట్ లో మహిళా భక్తులు బట్టలు మార్చుకునేందుకు సరైన ఏర్పాట్లు చేయలేదు.
* అంతరాలయం బయట ఉచిత దర్శనం క్యూ లైన్ లో సామాన్య భక్తులకు ఉక్కపోత తప్పదు ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదు, ఫ్యాన్లు సంఖ్య సరిపోదు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు నారంశెట్టి కుర్మారావు, కరిమికొండ శివరామ కృష్ణా, బుద్ధన ప్రసాద్, రాళ్ల పూడి గోవింద్, పుల్లారావు, శానంపూడి శిరీష, రమాదేవి, ఉదయలక్ష్మి, విజయలక్ష్మి, సుజాత రావు, కాంత కుమారి, విజయవాడ నగర అధికార ప్రతినిధి ముద్దాన స్టాలిన్ శంకర్, 37, 38, 53 డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీల కరుణాకర్, సిగనంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాస్, విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్, మరియు జనసేన పార్టీ నాయకులు నామాల కార్తీక్, నోటచర్ల పవన్ కళ్యాణ్, తమ్మిన అరవింద్, సోమీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఎంపిటిసి సభ్యులను సత్కరించిన రాజోలు జనసేన



శతఘ్ని న్యూస్: రాజోలు, రాజోలు మండలంలో జనసేన పార్టీ ఎంపిటిసి సభ్యులు ప్రమాణస్వీకారం చేసి సంవత్సరం అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సందర్భంగా వారిని పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## గిరిజన కుటుంబాలకు జనసేన రేషన్


* ప్రభుత్వం ఇచ్చే వరకు ఇస్తామన్న జనసేన నేత
* జనసేన ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదన్న శ్రీ బొబ్బేపల్లి సురేష్

శతఘ్ని న్యూస్: పాలకులు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని, వారి సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీ బొబ్బేపల్లి సురేష్ బాబు ఆరోపించారు. స్వతంత్ర అమృతోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్న వేళ ఇంకా కనీసం కప్పుకోవడానికి దుస్తులు, తల దాచుకోవడానికి ఇల్లు కూడా లేని పరిస్థితుల్లో గిరిజనుల బతుకులు ఉండడం దారుణమన్నారు. ముత్తుకూరు మండల పరిధిలోని ఆదాల నగర్ ప్రాంతంలో రోడ్డు పక్కన నివసిస్తున్న గిరిజన కుటుంబాలను సందర్శించారు. వారి స్థితిగతుల మీద ఆరా తీశారు. వారికి నెలకు సరిపడ బియ్యం జనసేన పార్టీ తరపున అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ సురేష్ బాబు మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదని, ముత్తుకూరు మండల పరిధిలో నివసిస్తున్న గిరిజనులకు కనీసం బియ్యం కార్డులు కూడా లేవు. జనసేన పార్టీ తరపున ఇప్పుడు తక్షణ సాయంగా బియ్యం ఇచ్చాం. ప్రభుత్వం స్పందించి వాలంటీర్ ద్వారా వారి వివరాలు నమోదు చేసుకుని బియ్యం కార్డు ద్వారా బియ్యం అందించేంత వరకు ప్రతి నెల వారికి జనసేన పార్టీ తరపున బియ్యం అందచేస్తామని అన్నారు. ఆ పది కుటుంబాలకు తక్షణం బియ్యం కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షేక్ రహీం, శ్రీ పవన్, శ్రీ శ్రీహరి, శ్రీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022








# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022


# జనసేనతో నా ప్రయాణం ...



**"జనసేనతో నా ప్రయాణం"** ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

కాకినాడలో పుట్టి, నర్సీపట్నంలో స్థిరపడి, జనసేన అధినేత ఆశయాలను సిద్ధాంతాలను నిత్యం ప్రజలలోనికి తీసుకెళ్ళేందుకు అహర్నిశలు శ్రమిస్తూ **"నర్సీపట్నం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్"** గా బాధ్యతలు నిర్వహిస్తూ... గొప్ప నాయకుడిని ఇచ్చిన తల్లికి కృతజ్ఞతతో ఆ తల్లి పేరు మీద **"అంజనా దేవి చారిటబుల్ ట్రస్టు"** ని స్థాపించి ఆ ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి **"పెనుపోతుల నాగు"** గారితో ఈనాటి మన **"జనసేనతో నా ప్రయాణం"**. జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం...

**శతఘ్నిన్యూస్:** నమస్కారం నాగు గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపథ్యం గురించి చెప్పండి?
**నాగు:** నా పేరు పెనుపోతుల నాగు. మాది కాకినాడ, మేము చిన్నప్పటి నుంచి నర్సీపట్నంలో ఉంటున్నాము. నాకు పూల వ్యాపారం ఉంది. నేనే ఇంటిలో పెద్ద వాడిని. అమ్మ, నాన్న, తమ్ముడు, చెల్లి ఉన్నారు. మా చెల్లికి పెళ్ళి అయింది. నేను, మా తమ్ముడు వ్యాపారాన్ని చూస్కుంటున్నాము.

**శతఘ్నిన్యూస్:** అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?
**నాగు:** మేము గతంలో ప్రజారాజ్యంలో పనిచేసాము. కానీ అనుకున్న రీతిలో పార్టీ ముందుకు వెళ్ళలేదు, దానితో మేము నిరాశ చెందాము. ఆ సమయంలో అధినేత పవన్ కళ్యాణ్ గారు పార్టీ స్థాపించడం జరిగింది. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, నిజాయతీ, పట్టుదల, సేవా నిరతిని చూసి పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీకోసం పని చేస్తున్నాను. చిరంజీవి మీద అభిమానంతో వచ్చాను, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వచ్చాను, ఆయన ప్రజలకి మంచి చేస్తారు. ఆయన లాగా ప్రజల గురించి ఆలోచించే వ్యక్తిని ఇప్పటి వరకు నేను చూడలేదు.

**శతఘ్నిన్యూస్:** జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?
**నాగు:** 2014 లో మార్చ్ 14న పార్టీ పెట్టగానే, మార్చ్ 15వ తేదీన ఉదయం నా బండి మీద జనసేన లోగో వేయించాను. ఆరోజు పట్టిన జెండా ఇప్పటికీ వదల్లేదు, వదలను కూడా..! అధినేత ఆశయాలు, సిద్ధాంతాలకి అనుగుణంగా అనుక్షణం పార్టీ కొసం నా వంతు శ్రమిస్తున్నాను.




**శతఘ్నిన్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?
**నాగు:** ఆయన నిజాయితీ, సేవాగుణం, అందరినీ కలుపుకు పోయే వ్యక్తిత్వం. ఇవి నాకు బాగా నచ్చే అంశాలు.

**శతఘ్నిన్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?
**నాగు:** నర్సీపట్నంలో నాయకత్వలోపం బాగా ఉంది. ఇంచార్జ్ లేకపోవడం ఒక కారణం అయితే మిగతా నాయకులను కలుపుకుని పోలేకపోవడం మరొక కారణం. సమన్వయలోపం చాలా ఎక్కువగా ఉంది. ప్రజల్లో అధినేత మీద ఉన్న నమ్మకాన్ని నాయకులు ముందుకు తీసుకువెళ్ళలేకపోతున్నారు. ఇక్కడ నాయకులలో అభిప్రాయ బేధాలు బాగా ఉన్నాయి.




**శతఘ్నిన్యూస్:** పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?
**నాగు:** మేము అన్ని రకాలుగా ప్రజలని పార్టీలోకి తీసుకురావాలని చూస్తున్నాము.
★ నేను నర్సీపట్నం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంటుని, అభిమానులుగా ఉండిపోయిన వాళ్ళని కూడా అధినేత ఆశయ సిద్ధాంతాల గురించి తెలియచేసి జనసైనికులుగా మారుస్తున్నాను.
★ నేను అంజనా దేవి చారిటబుల్ ట్రస్టు(మనకి ఇంత గొప్ప నాయకుడిని ఇచ్చిన తల్లికి కృతజ్ఞతతో ఈ పేరు పెట్టాను)ని స్థాపించాను. ఈ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు... పిల్లలకి బుక్స్, పెన్నుల పంపిణీ, పేదవారికి దుప్పట్లు పంచడం, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలు నాటడం,

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022


మొక్కలు పంచడం, హాస్పిటల్లో పండ్లు పంపిణీ చేస్తున్నాను. ఇలా అన్ని విధాలుగా పార్టీ కోసం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. మాకు ఈ సహాయగుణం కూడా అధినేత వల్ల మాకు వచ్చింది. ఆయన స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాలు చేస్తున్నాము.




**శతఘ్ని న్యూస్:** : జనసేన తరపున చేసే కార్యక్రమాలకు మీ నియోజకవర్గ ఇంచార్జ్ లేదా మీ నియోజకవర్గ నాయకులు ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తారు?

**నాగు:** మనం అన్ని ఏర్పాటు చేస్తే చివరిలో వచ్చి రిబ్బన్ కటింగ్ చేసి వెళ్ళిపోతారు. ఇలా చేయడం అనేది పార్టీకి కరెక్ట్ కాదు, చేసే వాడిని చేయినిస్తూ ముందుకు తీసుకువెళ్లాలి, అప్పుడే వాళ్ళని చూసి మరొక 10 మంది మరిన్ని కార్యక్రమాలు చేయడానికి ముందుకు వస్తారు. ఆ రకంగా చేస్తే పార్టీ మరింత ప్రభావితం అవుతుంది.

**శతఘ్ని న్యూస్:** జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**నాగు:** రైతుగా ఎందకు పుట్టానురా అని అనుకునే స్థితిలో ప్రజలు ఉన్నారు. అంత ఇబ్బందులకి గురి అవుతున్న ప్రజలకి నేను ఉన్నాను అంటూ అండగా నిలిచిన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు తన కష్టార్జితాన్ని ప్రతీ కౌలు రైతు కష్టాన్ని తీర్చడానికి ఉపయోగిస్తున్నారు. ఒక లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులిపేసుకోకుండా వాళ్ళ పిల్లలు భవిష్యత్ ని కూడా చూస్కుంటున్నారు. 30 కోట్లు ఇవ్వడం అనేది మామూలు విషయం కాదు, నేను ఎప్పటి నుంచో చూస్తున్నాను ఒక రూపాయి సొంత డబ్బులు ఖర్చుపెట్టిన నాయకుడిని ఇప్పటి వరకు నేను చూడలేదు.



**శతఘ్ని న్యూస్:** దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

**నాగు:** ఏ రాజకీయ పార్టీ చూసినా కార్యకర్తలు గురించి ఆలోచించడమే లేదు, వాళ్ళ అవసరాలకి మాత్రమే ఉపయోగించుకునేవారు పార్టీ నాయకులు. కానీ, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రం ప్రతీ జనసైనికుడికి క్రియాశీలక సభ్యత్వం ఇచ్చి ఇన్సూరెన్స్ కల్పించి మీకు కష్టం వస్తే నేను మీ కుటుంబాలకి అన్న, తమ్ముడినై తోడు ఉంటానని భరోసా ఇచ్చి ఎంతో మంది కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

**శతఘ్ని న్యూస్:** జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

**నాగు:** ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తుంది తప్ప ప్రజలు కష్టాలు తీర్చట్లేదు. వాలంటీర్లు, సచివాలయాలు, స్పందనలని ఎన్ని పెట్టినా కూడా ప్రజలు కష్టాలు తీరడం లేదు. ప్రభుత్వం తిప్పించుకుంటుంది కానీ పని చేయడం లేదు. ఎవరూ మనల్ని ఏమీ చేయలేరు అని ధీమాగా ఉన్నారు. ప్రజలని తిప్పిస్తూ కాలం గడిపేస్తుంది ప్రభుత్వం. ఇలాంటి సమయంలో అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జనవాణి ఆలోచన చాలా బాగుంది. ప్రజలకి చేయకపోతే ఎవరు అడుగుతారులే అనుకుని పనిని ఎగ్గొట్టిన ప్రతీ ఒక్కడికి నేను ఉన్నాను అంటూ గళం ఎత్తుతున్నారు. ప్రజలకి అండగా నిలబడి సమస్య అని వచ్చిన ప్రతీ ఒక్కరికీ వాళ్ళ సమస్యని తీరుస్తున్నారు.

★ అధికారం ఉంటే సరిపోదు, ప్రజలకి అండగా నిలబడే నాయకుడై ఉండాలి.



**శతఘ్ని న్యూస్:** త్వరలో పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

**నాగు:** యాత్ర చేయడం వల్ల ప్రభుత్వం ఎగ్గొటే పథకాలు, ప్రజల కష్టాలు, ప్రభుత్వ అవినీతి తెలుస్తాయి. పవన్ కళ్యాణ్ గారు వస్తున్నారు అంటే భయపడతారు. ఆయన తిరగడం వల్ల పార్టీ ఇంకా బలం పుంజుకుంటుంది, ఎంతో మంది యువత ఆయనను చూస్తే రాజకీయ దిశగా అడుగులు వేస్తారు.

**శతఘ్ని న్యూస్:** 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

**నాగు:** జనసేన లేకుండా ఏ పార్టీ కూడా ప్రభుత్వాన్ని స్థాపించలేదు.

ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజలని నిండా ముంచేశారు, ప్రజలు అన్ని తెలుసుకుంటున్నారు రాబోయే ఎన్నికల్లో మీకు సరైన బుద్ధి చెప్పి తీరుతారు.

**శతఘ్ని న్యూస్:** జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

**నాగు:** మీడియా సపోర్ట్ లేకపోవడం అనేది చిన్న ఇబ్బందికి దారితీస్తుంది, గ్రామంలో ఉన్న వారికి న్యూస్ మాత్రమే ఆధారం, అందులో ఏది చూపిస్తే అదే నమ్ముతున్నారు. పార్టీ గురించి తప్పుడు సమాచారం తప్ప ఆయన చేసిన సేవాకార్యక్రమాలు మాత్రం ప్రజలకి కావాలనే తెలియపరచట్లేదు, మీడియా వాళ్ళు కూడా వాళ్ళకి అమ్ముడుపోతున్నారు తప్ప మంచి చెడ్డ చూడట్లేదు. ఫోన్ గురించి అవగాహన చాలా తక్కువ మందికి ఉంటుంది. దాని వల్ల అందరూ న్యూస్ చానెల్స్ ని మాత్రమే చూస్తున్నారు. చాలా మందికి తెలుసు ఈ ప్రభుత్వం చేస్తున్న పని తీరు, కానీ గ్రామంలో ఉన్న వాళ్ళకి తెలియట్లేదు. దాని వల్లే ఓటు బ్యాంకు మారట్లేదు. తప్పులని కానీ, అవినీతిని కానీ, మంచి చెడులు కానీ ఏదైనా ఉన్నది ఉన్నట్టుగా మీడియా వారు ప్రజలకి చూపిస్తే బాగుంటుంది. మేము చెపితే తప్ప మా ఉత్తరాంధ్రలో ఉన్న మారుమూల గ్రామ ప్రజలకు కౌలు రైతు భరోసా యాత్ర కానీ, జనవాణి గురించి కానీ పెద్దగా ఎవరికి తెలియని స్థితిలో ఉన్నారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 25 సెప్టెంబర్ 2022




**శతఘ్నిన్యూస్:** శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

**నాగు:** ఛానల్లు, పత్రికలు మనకి సపోర్ట్ లేకపోయినా ఎప్పటికప్పుడు అధినేత చేస్తున్న కార్యక్రమాలు, అన్ని నియోజకవర్గాలలో పార్టీ కోసం శ్రమిస్తున్న నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, కార్యకర్తలు చేస్తున్న ప్రతీ పార్టీ కార్యక్రమానికి ఎప్పటికప్పుడు మీ సహాయం అందించి మీ శతఘ్ని న్యూస్ వేదిక ద్వారా ప్రజలకి చేరువ చేస్తునందుకు ధన్యవాదాలు.






**శతఘ్నిన్యూస్:** పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమైనా ఉందా?

**నాగు:** టీడీపీ ప్రభుత్వాన్ని చూసారు, ఒక్క ఛాన్స్ అన్న వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని చూసారు. ప్రజల నమ్మకాన్ని రెండు ప్రభుత్వాలు నీరుకార్చాయి. రాష్ట్రాన్ని అప్పులో తోసి అంధకారంలో ఉంచారు. ఇప్పటికైనా ప్రజలు తెలుసుకుని సరైన నాయకత్వాన్నిని ఎంచుకోవాలని కోరుకుంటున్నాను.

**శతఘ్నిన్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్నిన్యూస్ టీం తరపున ధన్యవాదములు పెనుపోతుల నాగు గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.**

